క్లుప్తంగా

7న భీమవరంలో అల్లూరి శతవర్ధంతి కార్యక్రమం

భీమవరం: అల్లూరి సీతారామరాజు శత వర్ధంతిని పురస్కరించుకుని ఈనెల 7వ తేదీన భీమవరం టుటౌన్‌లోని సీతారామరాజు స్మృతివనంలో ఘన నివాళి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అల్లూరి సీతారామరాజు సేవాసమితి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రధానకార్యదర్శి నడింపల్లి నానిరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సేవాసమితి సభ్యులు, అల్లూరి అభిమానులు పాల్గొవాలని కోరారు.

ఉండిలో పీవీఎల్ విజయం ఖాయం

ఆకివీడు: ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుస్తారని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్, జిల్లా కాపు సంఘం నాయకులు నంద్యాల సీతారామయ్య చెప్పారు. కుప్పనపూడిలో శనివారం గ్రామకమిటీ అధ్యక్షుడు మెంటే లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో అందరికి అందుబాటులో ఉండి అందరివాడుగా పేరొందిన పీవీఎల్ నరసింహరాజుకు పూర్తి మద్దతు ఉందని చెప్పారు. జగనన్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, ఉండిలో అభివృద్ధి పరుగులు పెట్టాలన్నా ఫ్యాన్ గుర్తుకు వేటు వేయాలని కోరారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబటి రమేష్, నూకల సత్యనారాయణ, యాళ్ళ రవి కుమార్, ముక్కు చంటి, చిట్టిబొమ్మ లక్ష్మణరావు, మెంటే రాముడు, గాతల జాన్ తదితరులు పాల్గొన్నారు.

వేండ్రలో వలంటీర్ల రాజీనామా

పాలకోడేరు: వేండ్ర గ్రామంలో 14 మంది సచివాలయ వలటీర్లు శనివారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఇన్‌చార్జి సచివాలయ గ్రేడ్ 5 కార్యదర్శి లక్ష్మీదేవికు తమ రాజీనామా పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో వలంటీర్లుగా బాధ్యతలు స్వీకరించామన్నారు. అయితే ప్రతిపక్ష పార్టీలు తమపై చేస్తున్న అసత్య ఆరోపణలకు నిరసిస్తూ వలంటీర్ ఉద్యోగాలకు రాజీనామా చేసినట్లు చెప్పారు.

జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందాం

- అభివృద్ధిలో అగ్రగామి భీమవరం
- ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



వీరవాసరం మండలంలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): ఫ్యాన్ గుర్తుపై ఓటు వేద్దాం, మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలతో కలిసి పట్టణంలోని 6,7,8,9,10 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఇదే కూటమితో 650కి పైగానే హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేశాడన్నారు. ఈ ఎన్నికలలో కూడా చంద్రబాబు ప్రజలను మరోసారి మోసం చేయడానికి అమలు సాధ్యం కాని మోసపూరిత హామీలను ఇస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి సహకరంతో భీమవరం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. 10 ఏళ్ల పాటు భీమవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పనిచేసిన పులపర్తి రామాంజనేయులు ఏమి అభివృద్ధి పనులు చేశారని ఆయన ప్రశ్నించారు. తాను చేసిన అభివృద్ధి ప్రజలందరికి కనిపిస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో కూడా ప్రజలు మరోసారి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గూడూరి ఉమాబాల మాట్లాడుతూ నర్సాపురం పార్లమెంట్ నియోజవర్గంలో శాశ్వత అభివృద్ధి పనులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వేగిరాజు రామకృష్ణంరాజు, ఏపీ క్రిష్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మేడిది జాన్సన్, డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, తోట భోగయ్య, కానుబోయిన వెంకటరమణ, బొక్కా గోపి, వేండ్ర విజయదుర్గ, గాదిరాజు రామరాజు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, వర్మ, సాగిరాజు విజయకృష్ణంరాజు, పాలవెల్లి మంగ, కట్టారవి, గుంటి ప్రభు చెలంకి గిరి, ఎంఎస్ఆర్, వాసర్ల ముత్యాలరావు, కామన నాగేశ్వరరావు, వాసర్ల ప్రవీణ్, అల్లూరి నాగవల్లి, వాసంశెట్టి శ్రీనివాస్, కొత్తల కృష్ణబాబు, అల్లూరి నాగవల్లి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి

వీరవాసరం: అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కోరారు. వీరవాసరం మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో మరోసారి సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. వీరవల్లిపాలెం, చింతలకోటిగరువు, వడ్డిగూడెం, పెరికిపాలెం, నందమూరి గరువు గ్రామాల్లో ఎమ్మెల్యే శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రజలను నేరుగా కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇంటింటికి ఉచితంగా మంచినీటి కుళాయిలు అందించడానికి జలజీవన్ మిషన్‌లో నిధులు కేటాయించి చాలావరకు పనులు పూర్తి చేశామన్నారు. ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తేనే రాష్ట్రంలో పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటిపల్లి బాబు, గొలగాని సత్యనారాయణ, కడలి ధర్మారావు, చెల్లబోయిన పద్మకుమారి, దాసరి మహాలక్ష్మి, సైదు శ్రీనివాస్, కందుల వెంకటేశ్వరరావు, మేకల కొండ, పోలిశెట్టి సత్యనారాయణ, ఎం ఏసురాజు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం ప్రచార యాత్రను విజయవంతం చేయండి

భీమవరం అర్బన్: మండలంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే మేమంతా సిద్ధం ఇంటింటా ప్రచార యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు శనివారం తెలిపారు. మండలంలో సాయంత్రం 4 గంటలకు పెదగరువు, శ్రీరామపురం, వెంప గ్రామాల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొవాలని కోరారు.

బీరు సీసాతో వ్యక్తిపై దాడి

భీమవరం: పాతగొడవలు కారణంగా వ్యక్తిపై బీరుసీసాతో దాడిచేయగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు భీమవరం వన్‌టౌన్ ఎస్ఐ ఎం వెంకటేశ్వరరావు శనివారం చెప్పారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని అరుందతీపేటకు చెందిన ముత్తా చిన్న శుక్రవారం రాత్రి తన స్నేహితులతో కలిసి ఉండగా గునుపూడి గరువు పేటకు చెందిన ములపర్తి రాజు బీరుసీసా పగులగొట్టి మెడపై గాయపర్చాడన్నారు. తీవ్రంగా గాయపడిన చిన్నా భీమవరం ప్రభుత్వాస్పత్రిలో చేరగా మెరుగైన వైద్య కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి



భీమవరం మండలంలో బేతపూడిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



భీమవరం 16వ వార్డులో ఎమ్మెల్యే గ్రంధికి మద్దతుగా ప్రచారం చేస్తున్న మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు బృందం

భీమవరం అర్బన్: ప్రతి ఒక్కరూ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు కొట్టి కుటుంబరావు అన్నారు. భీమవరం మండలంలోని బేతపూడి గ్రామంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు మద్దతుగా శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టి కుటుంబరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హయాంలో పరుగులు పెట్టిందన్నారు. తాడేరు వద్ద గునుపూడి సౌత్ డ్రైయిన్‌పై రూ. 2 కోట్ల 30 లక్షలతో వంతెన నిర్మించారన్నారు. 100 పడకల ఆస్పత్రి కోసం 4 ఎకరాలు సొంతంగా ఇచ్చారన్నారు. సొంతింటి కల నెరవేర్చేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 15 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కురేళ్ల భూలక్ష్మి, సమతం ఉమా, కడియం వెంకటేశ్వరరావు, బుంగా ప్రహ్లాదుడు. కురేళ్ల నాగేశ్వరరావు, గుడివాడ నాగభూషణం, పోతుల మధు, కొట్టి వెంకటసుబ్బయ్య కేతనపల్లి సత్యానందం, చెలంకూరి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

గంధ్రి శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే గెలిపించండి

భీమవరం (ప్రకాశం చౌక్): ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందుకున్న కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాయని, మరోసారి రాష్ట్రంలో జగన్, భీమవరంలో గ్రంధి శ్రీనివాస్‌ను గెలిపించుకోవాలని మాజీ కౌన్సిలర్ నందమూరి ఆంజనేయులు, వారి మిత్ర బృందం అన్నారు. స్థానిక 16వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు మద్దతుగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కొమ్ము శ్రీనివాస్, బోణము సురేష్, వంగా సతీష్, చెన్నంశెట్టి శ్రీను, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హామీలు నిలబెట్టుకున్న జగన్‌ను ఆశీర్వదించాలి



దొడ్డనపూడిలో గజమాలతో పీవీఎల్‌ను సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

కాళ్ల: ఐదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఓట్లు వేసి ఆశీర్వదిస్తారని ఉండి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు ధీమా వ్యక్తం చేశారు. కాళ్ల మండలం దొడ్డనపూడి, కాళ్ల గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పీవీఎల్ నరసింహరాజుకు ప్రజలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున హారతలు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీవీఎల్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ఓట్లు అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ప్రలోభాలతో ప్రజలను మోసగించేందుకు టీడీపీ నాయకులు సిద్ధపడుతున్నారని అన్నారు. వారి మాయమాటల్లో పడి భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని హితవు పలికారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. గతంలో చంద్రబాబు అబద్ధపు హామీలు ఇచ్చి మహిళలు, రైతులను మోసం చేసిన విసయం ప్రజలకు గుర్తు చేశారు. గతంలో ఆయన మాయమాటలు నమ్మి మోసపోయారని ఇప్పుడు మళ్లీ మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు వస్తున్నారని ప్రజలే ఆయనకు తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. రాష్ట్ర క్షత్రీయ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు(వాసు), ఆకివీడు ఏఎంసీ చైర్మన్ రసూల్ బీబీ, కాళ్ల సొసైటీ అధ్యక్షుడు సుంరక భోగేశ్వరరావు, గుండా సాయి, కాళ్ళ, దొడ్డనపూడి ఎంపీటీసీలు ఇర్రింకి జగన్, గంట బాలు, కొల్లి రామకృష్ణ, దేవీ ప్రసాద్, మాదాసు అబ్బులు, వడ్డీకాసులు, గనిశెట్టి బెనర్జీ, గనిశెట్టి పుండరీకాక్షుడు, మహంకాళి, ఇర్రింకి వీరరాఘవులు, గనిశెట్టి షణ్ముఖ్, నిమ్మల తాతపండు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమవరం అర్బన్: భీమవరం పట్టణంలోని ఏఎస్ ఆర్ నగర్‌లోని 33/11 కేవీ ఇండోర్ విద్యుత్ ఉప కేంద్ర పరిధిలో ఆదివారం వార్షిక మరమ్మతులు నిమిత్తం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్‌ఖాన్ శనివారం తెలిపారు. చినఅమిరం, రాయలంలోని కొన్ని ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రెండోరోజు కొనసాగిన హోమ్ ఓటింగ్



కాళ్ల మండలం దొడ్డనపూడిలో హోమ్ ఓటింగ్ నిర్వహిస్తున్న అధికారులు

ఉండి: ఉండి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న హోమ్ ఓటింగ్ కార్యక్రమంలో భాగంగా రెండోరోజు శనివారం 53 ఓట్లు పోలైనట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య తెలిపారు. 85 ఏళ్ల పైబడినవారు, 40 శాతం కంటే అధికంగా అంగవైకల్యం కలిగిన వారికి ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిన హోమ్ ఓటింగ్ ప్రక్రియ నియోజకవర్గంలో కొనసాగుతుందన్నారు. దీనిలో భాగంగా ఉండి మండలంలోని 23 ఓట్లకుగాను 22 ఓట్లు పోలయ్యాయని ఎన్నార్పీ అగ్రహారానికి చెందిన ఒకరు మృతి చెందినట్లు ఆయన తెలిపారు. అలాగే కాళ్ల మండల పరిధిలో 16 ఓట్లు, పాలకోడేరులో 15 ఓటు పోలయ్యాయన్నారు. నియోజకవర్గంలో రెండు రోజుల హోమ్ ఓటింగ్ కార్యక్రమంలో 100 మంది ఓట్లు వేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంఈవోలు, డీటీలు, వీఆర్వోలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

పాలకోడేరు: మండలంలోని కుముదవల్లి గ్రామంలో 102 ఏళ్ల శతాధిక వృద్ధురాలు వి.లక్ష్మీ నరసమ్మ హోం ఓటింగ్ ద్వారా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, సిబ్బంది ఆమె ఇంటికి వెళ్లి ఓటు వేయించారు. గొల్లలకోడేరు, మోగల్లు, కోరుకొల్లు, గరగపర్రు గ్రామాల్లో కూడా వృద్ధులు దివ్యాంగులతో ఓటు వేయించారు. ఈ సందర్భంగా పీవోలు టి అనూహ్య, పెన్మెత్స నాగరాజు మాట్లాడుతూ మండలంలోని రెండోరోజు హోం ఓటింగ్‌లో భాగంగా 15 ఓట్లు లక్ష్యానికి పూర్తి శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. 85 ఏళ్ల అంటే వయసు ఎక్కువ ఉన్న వృద్ధులు 11 మంది, పీడబ్ల్యూడీ ఓటర్లు నలుగురు 4 ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు బొక్కా జార్జిప్రసాద్, కే లక్ష్మి శ్యామ్‌కుమార్, బీఎల్‌వోలు నాగతులసి, సుబ్రహ్మణ్యం, స్వామినాయుడు, పూర్ణిమ, సహాయక సిబ్బంది వీడియోగ్రాఫర్లు, పోలీసులు ఉన్నారు.

సంక్షేమమే వైఎస్సార్‌సీపీ గెలుపు సూత్రం



సమావేశంలో మాట్లాడుతున్న పీవీఎల్ సోదరుడు గోపాలకృష్ణంరాజు

ఉండి: రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమమే వైఎస్సార్ సీపీ గెలుపు సూత్రమని పీవీఎల్ సోదరుడు గోపాలకృష్ణంరాజు, ఆ పార్టీ మండల పరిశీలకుడు పాతపాటి వర్మ అన్నారు. శనివారం ఎన్నార్పీ అగ్రహారంలోని మండల పార్టీ ఎన్నికల కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ, వర్మ మాట్లాడుతూ తన పాలనలో మంచి జరిగితేనే ఓటు వేయండని అడిగే దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. నెరవేర్చలేని వాగ్దానాలు మేనిఫెస్టోలో పెట్టి ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు చంద్రబాబు సిద్ధమయ్యాడని, కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. ఎమ్మెల్యేగా పీవీఎల్‌ను, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణ రాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, ఎన్నార్పీ అగ్రహారం సర్పంచ్ సూరవరపు కనకదుర్గవెంకటాచార్యులు, కమతం సౌజన్యబెనర్జీ, గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, బడుగు బాలాజీ, చిట్టూరి రత్నరాజు, ఎంపీటీసీ మున్నలూరి సువర్ణలక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.